# పురపాలక సంఘ కార్యాలయము, సిద్దిపేట
## జిల్లా : మెదక్

## కౌన్సిల్ ప్రస్తావన

**ఫైల్ నెం.బి1/529/83**

సిద్దిపేట పురపాలక సంఘం పరిధిలో ఉన్న భవనములకు అనగా నివాస భవనములు మరియు నివాసేతర భవనములకు కలిపి ఈ దిగువ వచ్చిన రేట్ల ప్రకారముగా సంవత్సరపు అద్దె విలువపై ఆస్థి పన్ను విధించబడుచున్నది.

12.50 % - సాధారణ పన్ను
6.25% - నీటి పన్ను
3.125% - వీధి దీపముల పన్ను
2.00% - పాకిపన్ను
--------
23.875%
--------

మరియు ఆస్థి పన్ను పై రూపాయలకు 0.80 పైసలు గ్రంథాలయ పన్ను వసూలు చేయబడుచున్నది. కానీ ఆంధ్రప్రదేశ్ పురపాలక సంఘాల చట్టం 65లోని 87 సెక్షన్ ప్రకారముగానీ నివాస గృహములకు సంవత్సరపు అద్దె విలువ 25% మించకుండ, నివాసేతర గృహములకు సంవత్సరపు అద్దె విలువ 33% మించకుండా ఆస్థిపన్ను విధించవలసియున్నది. కావున పై విధముగా వేర్వేరు రేట్లు నిర్ణయించవలసినదిగా పురపాలకసంఘాల ఉపసంచాలకుడు తేది: 05-02-1983 రోజున ఈ కార్యాలయమును సందర్శించినప్పుడు కమీషనర్‌గారిని ఆదేశించనైనది.

కావున ప్రస్తుత రేట్లను నివాస భవనములకు ఉంచుతూ నివాసేతర భవనములకు సంవత్సరపు అద్దె విలువ పై 33% మించకుండా తేది :01-04-1983 నుండి అమలులో వచ్చునట్లు నిర్ణయించుటకు ఆమోదించుటకై పురపాలక సంఘం వారిని కొరనైనది.

**తీర్మాణము నెం.247 తేది : 10-03-1983**

**తీర్మాణము:-**

తేది : 01-04-1983 నుండి నివాసేతర భవనాలపై ఈ దిగువ చూపబడిన విధముగా పన్ను శాతాన్ని హెచ్చించుటకు కౌన్సిల్ తమ ఆమోదాన్ని తెలుపుతూ ఏకగ్రీవముగా చట్ట ప్రకారముగా అమలు పరుచుటకు కమీషనర్‌గారిని కోరనైనది.

సాధారణ పన్ను - 16 %
నీటి పన్ను - 8%
విద్యుదీపముల పన్ను - 4%
పాకి పన్ను - 2%
లైబ్రరీ పన్ను ప్రభుత్వ నిర్ణయించిన ప్రకారముగా

సం/-
చైర్మన్,
పురపాలక సంఘం, సిద్దిపేట.

//నిజప్రతి//

కమీషనర్
పురపాలక సంఘం, సిద్దిపేట.

Scanned by CamScanner

# పురపాలక సంఘ కార్యాలయము, సిద్దిపేట
## జిల్లా : మెదక్

## కౌన్సిల్ ప్రస్తావన

**ఫైల్ నెం.బి1/529/83**

పురపాలక సంఘం వారు తమ తీర్మానము నెం.247 తేది : 10-03-1983లో పట్టణములోని నివాసేతర భవనాల పై ఈ క్రింద తెలిపిన రేట్ల పై తేది : 01-04-1983 నుండి అమలులోనికి వచ్చినట్లు ఆస్థి పన్ను రేట్లను సవరించనైనది.

| | | |
|---|---|---|
| 1) సాధారణ పన్ను | సంవత్సరపు అద్దె విలువ | 16% |
| 2) నీటి పన్ను | ,, | 8% |
| 3) విద్యుదీపముల పన్ను | ,, | 4% |
| 4) పాకిపన్ను | ,, | 2% |
| 5) లైబ్రరీ పన్ను | ప్రభుత్వము నిర్ణయించిన ప్రకారముగా | |

అందువల్ల ఈ కార్యాలయపు నెం.బి1/529/83 తేది : 10-03-1983 గల ప్రకటనలు స్థానికములో ముఖ్యమైన ప్రదేశములలో తేది : 13-03-1983 మరియు 14-03-1983 రోజులలో ప్రకటించిన సంతకములు గైకొననైనది.

అట్టి ప్రకటనను మెదక్ జిల్లా రాజపత్రములో ప్రకటించుటకు ఈ కార్యాలయపు లేఖ నెం.బి1/529/1983 తేది : 11-03-1983 ద్వారా జిల్లా కలెక్టర్ సంగారెడ్డిగారిని కోరనైనది. స్థానిక ముఖ్యమైన కార్యాలయాల నోటీసు బోర్డులలో పబ్లికేషన్ కొరకు పంపనైనది. అట్టి ప్రకటన తేది : 19-03-1983 నాడు ఈనాడు తెలుగు దినపత్రికలో ప్రచురించనైనది. పై ప్రకటనలో ప్రచురించిన ఒక నెలలోగా ఆక్షేపణలేమైనా ఉన్నచో సమర్పించుకోవలసినదిగా ప్రజలను కోరనైనది.

ఒక మాసము గడిచినది. కానీ ప్రజల నుండి ఇంత వరకు ఎలాంటి ఆక్షేపణలు రాలేదు. కావున నివాసేతర భవనాల పై తేది : 01-04-1983 పై రేట్లతో ఆస్థిపన్ను విధించుటకు ధృవపరచుటకు పురపాలక సంఘం వారిని కోరనైనది.

**తీర్మానము నెం.272 తేది :29-04-1983**

**తీర్మానము** :- **ఆమోదించనైనది.**

సం/-
**ఛైర్మన్,**
**పురపాలక సంఘం, సిద్దిపేట.**

**//నిజప్రతి//**

Nerendz
**కమీషనర్**
**పురపాలక సంఘం, సిద్దిపేట.**

**//నిజప్రతి//**

Nerendz
**కమీషనర్**
**పురపాలక సంఘం, సిద్దిపేట.**

Scanned by CamScanner